క్లుప్తంగా

వైభవంగా అష్టదళ పాద పద్మారాధన పూజ



చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం భక్త జనసందోహం నడుమ ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు-కిరణ్మయి దంపతుల ఆధ్వర్యంలో అష్టదళ పాద పద్మారాధన పూజ వైభవంగా నిర్వహించారు. భక్తుల సమక్షంలో 108 బంగారు పుష్పాలు, వెండి పాదపద్మంతో అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ కుర్రెంల మోహన్, వీరన్న, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలు అవసరం

● ప్రొఫెసర్ ప్రభాకర్‌రెడ్డి



జనగామ: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అసరమని ఇందిరాగాంధీ జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ తుమ్మ ప్రభాకర్ రెడ్డి అన్నారు. జనగామ చంపక్‌హిల్స్ న్యూక్రియేషన్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం పంచప్రాణ క్రీడోత్సవం నిర్వహించారు. అనంతరం ప్రభాకర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. అథ్లెటిక్ ఈవెంట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు, చేతితో తయారు చేసిన క్రాఫ్ట్ ఎగ్జిబిట్స్ తదితర ప్రాజెక్టులను ప్రదర్శించారు. ట్రస్ట్ ప్రతినిధి ఎన్.చంద్రశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ వంశీ ఉన్నారు.

బాల్య వివాహాల నిర్మూలన ప్రతీఒక్కరి బాధ్యత

జనగామ: బాల్య వివాహాల నిర్మూలన ప్రతీఒక్కరి బాధ్యత అని, సఖీ కేంద్రం అందించే సేవలపై మహిళలకు అవగాహన కల్పించాలని మహిళా శిశు సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్ సూచించారు. అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జనగామ పట్టణంలో బాణాపురం, గుండ్లగడ్డ, అంబేడ్కర్ నగర్ కాలనీలో మెప్మా సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మెప్మా కోఆర్డినేటర్స్ షాహీన్, సమత, రాజేశ్వరి, సఖీ సెంటర్ నిర్వాహకురాలు రేణుక, కౌన్సిలర్ రాధిక, జ్యోతి పాల్గొన్నారు.

కమీషన్ల కోసమే రిజర్వాయర్ పనుల ఆలస్యం

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు దశమంతరెడ్డి




పాలకుర్తి టౌన్: కమీషన్ల కోసమే చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్‌ల పనులు ఆలస్యం చేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల దశమంతరెడ్డి ఆరోపించారు. మంగళవారం పాలకుర్తి మండలం చెన్నూరు రిజర్వాయర్‌ను దశమంత్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చెన్నూరు, పాలకుర్తి, ఉప్పుగల్లు రిజర్వాయర్లకు మొదట రూ.370 కోట్లు కేటాయించినా రీడిజైన్ పేరుతో రూ.420 కోట్లకు పెంచారని, అయినా పనులు పూర్తికాకపోవడం శోచనీయమన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్, శోభనబోయిన శివరాజ్, పుసాల శ్రీమాన్, సుంకరనేని కోటేశ్వర్, సోమన్న, కడుదుల నిరంజన్‌రెడ్డి, కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్, అంజనేయులు, పెనుగొండ సోమశ్వర్ పాల్గొన్నారు.

సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొలిపాక సతీష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. శ్రీనివాస్, మల్లేశం, మనోహర్, సురేందర్, రాజేష్‌రెడ్డి ఉన్నారు.

ఆర్థికసాయం



పాలకుర్తి: లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన మద్దికుంట్ల వెంకటేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, మంగళవారం బాధిత కుటుంబానికి నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులు రూ.10 వేలతోపాటు బియ్యం అందజేశారు. గొల్లపల్లి శేఖర్, జిల్లెల గణేష్, జంపాల అంజయ్య, కొడెపాక రాజేందర్, లంగంపల్లి నర్సయ్య, మురళి, ముక్కెర సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం



మాట్లాడుతున్న డీపీఓ స్వరూపారాణి



రఘునాథపల్లి: సీఎం కప్ క్రీడల్లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, అధికారులు



లింగాలఘణపురం: క్రీడాకారులతో ఎంఈఓ విష్ణుమూర్తి, ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి, పీఈటీలు

● డీపీఓ స్వరూపారాణి

స్టేషన్‌ఘన్‌పూర్: క్రీడా పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, స్నేహభావం పెంపొందుతుందని జిల్లా పంచాయతీ అధికారి స్వరూపారాణి అన్నారు. ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం సీఎం కప్ మండల స్థాయి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డీపీఓ మాట్లాడారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. ఆర్‌డీఓ డీఎస్ వెంకన్న, కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ పోగుల సారంగపాణి, సీఐ జి.వేణు, ఎంపీడీఓ విజయశ్రీ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పీడీలు శ్రీనివాస్, కొండ రవి పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

రఘునాథపల్లి: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆయన అధికారులతో కలిసి మూడు రోజుల సీఎం కప్ -2024 క్రీడలు ప్రారంభించారు. ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాసులు, తహసీల్దార్ మోహ్సిన్‌ముజ్తబ, మండల ప్రత్యేకాధికారి రాజేందర్‌రెడ్డి, ఎస్సై దూదిమెట్ల నరేష్, ఎంఈఓ రఘునందన్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం కప్‌లో మండల స్థాయి విజేతలు

లింగాలఘణపురం: మండలంలో నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాల్లో విజేతలను మంగళవారం జరిగిన పోటీల్లో ప్రకటించారు. విజేతలు ఈ నెల 16 నుంచి జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారు. రెండు రోజులగా జరిగిన క్రీడల్లో ఎంఈఓ విష్ణుమూర్తి, ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి, ఆయా పాఠశాలల పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

తరిగొప్పుల: ప్రజాపాలన,ప్రజా విజయోత్సవాలు పురస్కరించుకొని సీఎం కప్‌లో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు.పోటీలను మండల ప్రత్యేక అధికారి రాణాప్రతాప్, తహసీల్దార్ నాగేశ్వరచారి, ఎస్సై గుగులోతు శ్రీదేవి ప్రారంభించారు. ఎంపీడీఓ ఆలేటి దేవేందర్‌రెడ్డి , ఎంఈఓ నెల్లుట్ల జానకి, ఎంపీఓ మాలతి, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, వ్యాయమ ఉపాధ్యాయులు సుమలత, శైలజ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

కొడకండ్ల: మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ అన్నారు. మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గ్రేస్‌ఖజీయారాణి, ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, రాజేష్‌నాయక్, వెంకల్‌రావు, భిక్షపతి, వెంకన్న, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరచాలి

పాలకుర్తి టౌన్: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని డీఆర్‌డీఓ, మండల ప్రత్యేక అధికారి వసంత అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె ప్రారంభించారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ రాములు, ఎంఈఓ నర్సయ్య, ఎస్సై పవన్ కుమార్, ఆర్‌ఐ రాకేష్, పీఈటీలు పాల్గొన్నారు.

క్రీడలతో నాయకత్వ లక్షణాలు

దేవరుప్పుల: క్రీడలతో విద్యార్థి, యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ సూచించారు. మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో సీఎం కప్‌లో భాగంగా మండల స్థాయి పోటీలను వారు ప్రారంభించారు. పీడీలు, పీఈటీలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం కప్ పోటీలు

జఫర్‌గఢ్: మండలంలోని తిమ్మంపేట ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం సీఎం కప్ పోటీలను మండల ప్రత్యేకాధికారి డాక్టర్ రాధాకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో సారంగపాణి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వలలతో నారుమడికి రక్ష

● కోతులు, పందులు ధ్వంసం చేయకుండా ఏర్పాటు



నారు మడి చుట్టూ ఏర్పాటు చేసిన వల

బచ్చన్నపేట: ప్రస్తుత యాసంగి సీజన్ వరి నాట్ల కోసం అన్నదాతలు తమ విస్తీర్ణాలకు తగ్గట్టుగా నారు పోస్తున్నారు. నారుపోసిన మడులపై కోతుల గుంపులు వచ్చి మొలకెత్తిన వరి గింజలను తింటున్నాయి. రైతులు ఉదయం వేళ నారు వద్ద కాపలా ఉన్నా రాత్రి అడవి పందుల గుంపులు వచ్చి ఆ నారును తొక్కి ధ్వంసం చేస్తున్నాయి. అలాగే నెమళ్లు కూడా వచ్చి గింజలను తింటున్నాయి. రైతు టార్గెట్ మేరకు నారును పోస్తున్నా కోతులు, పందులు ధ్వంసం చేయడంతో తక్కువ ఎకరాలకు నారు వస్తోందని, ఇక చేసేదేమీ లేక నారుమడి చుట్టూ కర్రలను పాతి చుట్టూ వలను కడుతున్నారు. అలాగే బైండింగ్ వైరును కూడా చుడుతున్నారు. దీంతో బైండింగ్ వైర్ తాకితే అడవిపందులు, వలను చూస్తే కోతులు భయపడుతున్నాయని రైతులు చెబుతున్నారు. నారుపోసినప్పటి నుంచి కాపలా కష్టాలు మొదలై వరి పంటను కోసి కొనుగోలు కేంద్రాలకు తరలించి విక్రయించే వరకు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాల్లో కోతులు, పందుల బెడదను నివారించాలని రైతులు కోరుతున్నారు.

విగ్రహ రూపురేఖలు మార్చడం సరికాదు



లింగాలఘణపురం: తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య



రఘునాథపల్లి: తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

● బీఆర్ఎస్ నాయకులు

సాక్షి నెట్‌వర్క్: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ శ్రేణులు జిల్లా వ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలు, చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజల మనోభావాలు దెబ్బ తీసేలా నియంతలా వ్యవహరిస్తూ తెలంగాణ ద్రోహిగా మారాడని విమర్శించారు. ఆయా కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గౌడసమాజ చైతన్యమే 'గోపా' లక్ష్యం

● జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్



మాట్లాడుతున్న ఆంజనేయులుగౌడ్

జనగామ: సమాజంలో గౌడల్లో చైతన్యం తీసుకురావడమే గోపా లక్ష్యమని ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులుగౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గోపా కార్యవర్గం జిల్లాలో ఆదర్శంగా పని చేయాలని అన్నారు. అనంతరం గోపా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జనగామ మండల గౌరవ అధ్యక్షుడిగా సుదగాని కృష్ణ, అధ్యక్షుడిగా బొమ్మకంటి మధుప్రసాద్, ఉపాధ్యక్షులుగా మార్గ నర్సింహులు, శ్రీధర్, సాయికిరణ్, ప్రధాన కార్యదర్శులుగా కల్లెపు ఉపేందర్, నామాల మల్లేష్, కార్యదర్శిగా నామాల ఉపేందర్, బాల్నె రాజు, బైరి కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా నామాల రాములు, గొర్రెల రవి, రమేష వేణుగోపాల్‌లను ఎన్నుకున్నారు.

చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయడం తగదు

● సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గోపి



జనగామ: జిల్లా కేంద్రంలో తోపుడు బండ్లపై పండ్లు, కూరగాయలు విక్రయిస్తూ జీవనం సాగించే చిరు వ్యాపారులపై ట్రాఫిక్ ఆంక్షల పేరుతో మున్సిపల్ అధికారులు, పోలీసులు ఇబ్బందులకు గురిచేయడం తగదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గోపి అన్నారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు పాము శ్రీకాంత్ అధ్యక్షతన చిరు వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వందలాది మంది ప్రభుత్వ సహకారం లేకపోయినా ప్రైవేట్ ఫైనాన్స్‌లో అప్పులు తెచ్చుకుని చిరు వ్యాపారాలే జీవనాధారంగా మార్చుకున్నారని తెలిపారు. ప్రత్యామ్నాయ వ్యాపార ఏర్పాట్లు చేయకుండా చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. మహిళా సంఘం నాయకురాలు బండ సౌందర్య, గాదపాక దానమ్మ, నీల పద్మ, దేవరాజు ప్రమీల, వరలక్ష్మీ, సిద్దిలక్ష్మి, సునీత, చంద్రగిరి శ్రీనివాస్, చల్ల శివకుమార్, ఏదు లక్ష్మీ, పోతారం మమత తదితరులు పాల్గొన్నారు.

పంట అవశేషాలను కాల్చొద్దు

● ఏడీఏ వసంతసుగుణ



అవగాహన కల్పిస్తున్న ఏడీఏ వసంతసుగుణ

రఘునాథపల్లి: పంట అవశేషాలను కాల్చొద్దని స్టేషన్‌ఘన్‌పూర్ ఏడీఏ వసంతసుగుణ సూచించారు. మండలంలోని బానాజీపేటలో పలువురు రైతులు వరి కొయ్యలు కాల్చితే మంగళవారం ఏడీఏ వారితో మాట్లాడారు. వరి అవశేషాలను తగలబెట్టడం వలన విపరీతమైన వేడితో భూమిలో ఉపయోగకరమైన సూక్ష్మజీవులు చనిపోవడంతో పాటు భూమిలోని భూసారం దెబ్బతింటుందన్నారు. రైతులు వరి కొయ్యలను రోటవేటర్‌తో భూమిలో కలియదున్నడం వలన కార్బన్, నత్రజని, భాస్వరం ఉత్పత్తి చెంది పంటల దిగుబడి పెరుగుతుందన్నారు. రైతులు ఎవరూ వరి కొయ్యలు కాల్చవద్దన్నారు. అదే విధంగా పలువురు రైతుల వరి నారు మడులను పరిశీలించారు. చలి తీవ్రతకు అనుగుణంగా పాటించాల్సిన సూచనలు, సలహాలు అందించారు. జింక్ లోపం నివారణకు లీటర్ నీటికి రెండు గ్రాముల జింక్ సల్ఫేట్ పిచికారీ చేస్తే ప్రయోజనకరమని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఏటీఎం స్వాతి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజులు చెల్లించాలి

● విద్యార్థి సంఘాల డిమాండ్



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం, యువజన విభాగం నాయకులు

జనగామ: విద్యార్థుల రెండేళ్ల పెండింగ్ ఫీజులు చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం, యువజన విభాగం నాయకులు మంగళవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చిర్ర వీరస్వామి, పండుగ హరీష్ మాట్లాడుతూ బీసీ హాస్టళ్లకు, గురుకుల పాఠశాలలకు సొంత భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. నిమ్మల కుమార్, పిట్టల రజినీకాంత్, పసునూరి రంజిత్, బోళ్ల రాజ్‌కుమార్, నీల సాంబరాజు పాల్గొన్నారు.

పాడిపరిశ్రమ అభివృద్ధితో ప్రత్యామ్నాయ ఆదాయం

● డాక్టర్ రఘుబాబు



మందులు పంపిణీ చేస్తున్న రఘుబాబు

దేవరుప్పుల: వ్యవసాయరంగంతోపాటు రైతులు పాడిపరిశ్రమను అభివృద్ధి చేసుకుంటే ప్రత్యామ్నాయ ఆదాయాన్ని పొందుతారని పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ వి.రఘుబాబు సూచించారు. మంగళవారం మండలంలోని అప్పిరెడ్డిపల్లెలో పశుగణాభివృద్ధి సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో మేలుజాతి దూడల ప్రదర్శనతోపాటు గర్భకోశ వ్యాధులకు ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డాక్టర్ శిల్ప, పీవీసీ నిర్మల, డాక్టర్ ఎం సింధు ప్రియ, సూపర్‌వైజర్ జయపాల్ రెడ్డి , శ్రీనివాస్, సోమయ్య,విజయపాల కేంద్రం అధ్యక్ష,కార్యదర్శులు లక్ష్మి, జ్యోతి, గోపాల మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

నివాళి



జనగామ: పాముకుంట్ల యాదగిరిగౌడ్ అకాల మృతి తీరనిలోటని, సుదీర్ఘకాలంగా ఆయన అందించిన సేవలు గౌడ సమాజం మరువదని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ అన్నారు. మంగళవారం యాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కార్యదర్శి ఐలోని సుధాకర్ గౌడ్,పట్టణ అధ్యక్షుడు పాముకుంట్ల కృష్ణ మూర్తి, మధుసూదన్, సంతోష్, సానది రాజు, బిక్షపతి, నర్సింహాగౌడ్, యుగేందర్, వెంకటయ్య, శ్యాం ప్రసాద్ పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

చిల్పూరు: మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన రైతు కలకోళ్ల కొమురయ్యకు చెందిన లేగ దూడను ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు చంపారని, వెంటనే వారిపై చర్య తీసుకోవాలని విశ్వహిందూపరిషత్, భజరంగ్‌దళ్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు సంఘటన స్థలాన్ని పరిశీలించి మాట్లాడారు. రోజుమాదిరిగా కొమురయ్య లేగదూడను కొట్టంలో కట్టివేసి ఇంటికి వెళ్లాడు. ఉదయం వచ్చి చూడగా దూడ కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతకగా కొద్దిదూరంలో లేగను చంపి ఎత్తుకెళ్లారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేసినా నేటికి పట్టించుకోకపోవడం ఎంత వరకు సమంజసమన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

బచ్చన్నపేట: ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ ప్రకాష్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సర్వే నంబర్ 80, 81లోని ప్రభుత్వ భూమిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో కొందరు అక్రమంగా ఇంటి నిర్మాణానికి ముగ్గు పోస్తున్నారని, వారిపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ముగ్గు పోసిన వారికి నోటీసులను పంపించామని అన్నారు. ఎంఆర్ఐ శ్రీనివాస్‌రావు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన విద్యాసంస్థ ప్రతినిధి కారుపోతుల వెంకన్న రూపొందించిన బంగారపు పూత మాదిరి తలపించే నూతన సంవత్సర క్యాలెండర్‌ను మాజీ మంత్రి పద్మారావుగౌడ్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎమ్మార్పీఎస్ మంద కృష్ణ మాదిగ వేర్వేరుగా ఆవిష్కరించారు. మంగళవారం పెద్దమడూరుకు చెందిన బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమానికి హాజరైన వారు వేర్వేరుగా క్యాలెండర్ ఆవిష్కరించి అభినందించారు.

నేడు మహా పడిపూజ



జనగామ: జిల్లా కేంద్రం పాత బీటు బజారు శ్రీరామనవమి వేదిక ఆవరణలో నేడు(బుధవారం) శరణం శబరీశా భక్త బృందం ఆధ్వర్యంలో సాయంత్రం 6.15 గంటలకు అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నల్లనాగుల శ్రీనివాస్ స్వామి మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి శబరిమలై సన్నిధానంలో ప్రధాన పూజారిగా పనిచేసిన బ్రహ్మశ్రీ పరమేశ్వరన్ నంబూద్రి మంత్రోచ్చరణల నడుమ పడిపూజ జరుగుతుందన్నారు. అలాగే గాన గంధర్వ కలైమామని బిరుదాంకితుడు వీరమని రాజు, తనయుడు అభిషేక్ రాజు నేతృత్వంలో భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు. అయ్యప్పలు, భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. అనంతరం నల్లనాగుల శ్రీనివాస్, శేఖర్, పరకాల శ్రీనివాస్, బాలరాజు, మధు, సత్యనారాయణ, మాధవ్ కుమార్, ప్రసాద్, శ్రీనివాస్, దాస ఉపేందర్ సీఐ దామోదర్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించారు.

నేడు సీసీఐ కొనుగోళ్లు బంద్

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక వ్యవసాయ మార్కెట్ పరిధి శివునిపల్లిలోని శ్రీ శివసాయి కాటన్ ఇండస్ట్రీస్‌లో పత్తి నిల్వలు, పత్తి గింజలు పేరుకుపోవడంతో ఈనెల 11న(బుధవారం) సీసీఐ పత్తి కొనుగోళ్లు బంద్ చేస్తున్నట్లు మార్కెట్ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్యశిరీష్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి జన్ను భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. విషయాన్ని పత్తి రైతులు గమనించాలని, ఈనెల 11న శివసాయి కాటన్ ఇండస్ట్రీస్‌కు సీసీఐ కొనుగోళ్ల కోసం పత్తిని తీసుకురావద్దని వారు సూచించారు. కాగా, చిల్పూరు మండలం రాజవరం సిరి కాటన్ ఇండస్ట్రీస్‌లో యథావిధిగా సీసీఐ కొనుగోళ్లు జరుగుతాయన్నారు. సిరి కాటన్ ఇండస్ట్రీస్‌లో ఈనెల 12న సీసీఐ కొనుగోళ్లు పునఃప్రారంభిస్తారని తెలిపారు.

సంక్షిప్త సమాచారం

హర్షం

దేవరుప్పుల: మండలంలోని సీతారాంపురం అనాథ వృద్ధ శరణాలయంలో నెలకొన్న నీటి సమస్యను తెలుసుకున్న ఏపీకి చెందిన అమృతహస్త చారిటబుల్ ట్రస్టు మరమ్మతు పనులు చేయించి మోక్షం కలిగించడంపై నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ట్రస్టు ఆధ్వర్యంలో బోరు మరమ్మతు పనులు చేయించి మోటారు అందించడమేగాక ఒక్కరోజు భోజన వసతి, మందులు పంపిణీ చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ల అత్యవసర మరమ్మతు ఉన్నందున బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు స్టేషన్‌ఘన్‌పూర్ డీఈ రాంబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహ, వ్యవసాయ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ప్రజలు, రైతులు సహకరించాలని డీఈ కోరారు.

అభాగ్యులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

దేవరుప్పుల: అభాగ్యులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పెద్ద మడూరుకు చెందిన కాంగ్రెస్ మండల నాయకుడు బోనగిరి నర్సింహులు అనారోగ్యంతో నిమ్స్‌లో చికిత్స పొందుతుండగా ఆమె పరామర్శించి మెరుగైన వైద్యం కోసం వైద్యులతో మాట్లాడారు. అలాగే మండల కేంద్రానికి చెందిన బండి శ్రీహరికి ఆపరేషన్ కాగా పరామర్శించారు.

'హక్కుల సాధనకు పోరాటం అనివార్యం'

దేవరుప్పుల: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమకారుల హక్కుల కోసం పోరాటం అనివార్యమని టీయూఐకే ప్రతినిధులు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్‌లో వారు ప్రత్యేక రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి త్వరలో ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు దిశ, దశ నిర్దేశంపై చర్చించారు.

ఎన్నిక

చిల్పూరు: డీటీఎఫ్ మండల అధ్యక్షుడిగా యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో మంగళవారం జిల్లా కార్యదర్శి దూడయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షుడు ఎల్లయ్య, తస్లిమా ఫాతిమా, ప్రధానకార్యదర్శి సోమేశ్వర్‌రావు, కార్యదర్శి విక్రమ్, జిల్లా కౌన్సిలర్లు దాసరి గోవర్ధన్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, రాంరెడ్డి, దివాకర్‌రెడ్డి ఎన్నికయ్యారు.

అంబేడ్కర్ అవార్డు అందుకున్న రడపాక ఆరోగ్యం

స్టేషన్‌ఘన్‌పూర్: ఢిల్లీలో జరిగిన 40వ జాతీయ దళిత సాహిత్య అకాడమీ వార్షికోత్సవంలో భాగంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నేషనల్ అవార్డును ఘన్‌పూర్ డివిజన్ కేంద్రానికి చెందిన రడపాక ఆరోగ్యం సోమవారం అందుకున్నారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడారు. అంబేడ్కర్ జాతీయ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.

'రైల్వేస్టేషన్ దారి మూసి వేయొద్దు'

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని దుర్గమాత ఆలయం ముందు నుంచి రైల్వే అండర్ బ్రిడ్జి గుండా స్టేషన్‌కు వెళ్లే దారి మూసి వేయొద్దని స్థానికులు కోరారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పంచాయతీ కార్యదర్శిని కలిసి వినతి పత్రం అందజేశారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

చిల్పూరు: అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా భూమాత రైతు సంక్షేమ సంఘం పనిచేస్తుందని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాదం గట్టయ్య అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భూమాత రైతు సంక్షేమ నూతన సంఘాన్ని ప్రకటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ బాలరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారగోని పరమేశ్వర్, సంయుక్త కార్యదర్శి బోల్ల రాజ్‌కుమార్, కోశాధికారి కె.రాజయ్య, కమిటీ సభ్యులు ఉల్లొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

తరిగొప్పుల: మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీ, కమ్మరిపేటలో ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి మంగళవారం ప్రారంభించారు. చంద్రయ్య, నవీన్, పోషయ్య, లూకా, రవి, మొగిలి పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

పాలకుర్తి: అధికారంలోకి వచ్చి వంద రోజులు గడిచినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల పుల్లయ్య అన్నారు. మంగళవారం మండలంలోని గూడూరులో ఈ నెల 27,28 తేదీల్లో స్టేషన్‌ఘణపూర్‌లో నిర్వహించనున్న పార్టీ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

సైన్స్‌తోనే జీవనం

బచ్చన్నపేట: ప్రతి మనిషి జీవితం నిత్యం సైన్స్‌తోనే నడుస్తున్నదని మండల కేంద్రంలోని సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం పాఠశాల నుంచి జనగామ జిల్లా కేంద్రంలో జరుగుతున్న జిల్లా స్థాయి వైద్య విజ్ఞానిక ప్రదనర్శనకు విద్యార్థులను తీసుకెళ్లారు.

బియ్యం అందజేత

పాలకుర్తి: లక్ష్మీనారాయణపురంలో మద్దికుంట్ల వెంకటేశ్ అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎడవెల్లి సోంమల్లయ్య పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు.


బండనాగారంలో..

బచ్చన్నపేట: బండనాగారంలో ఇజ్జగిరి నర్సయ్య ఇటీవల మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకుడు ఇజ్జగిరి రాములు పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు.

రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేస్తే చర్యలు

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో షాపుల ఎదుట వాహనాలు ఎక్కువ సమయం పార్కింగ్ చేస్తే ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని, రోడ్లపై వామనలు నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై దూలం పవన్‌కుమార్ తెలిపారు. మంగళవారం రాత్రి మండల కేంద్రంలోని రాజీవ్ చౌస్తాలోని శ్రీరామ్ చిట్స్‌గల్లీలో ఎటువంటి వాహనాలను పార్క్ చేయొద్దని ఎస్సై సూచించారు.

మిస్సింగ్ కేసు నమోదు



జఫర్‌గఢ్: మండల కేంద్రానికి చెందిన సముద్రాల లక్ష్మి కనిపించడం లేదంటూ కుటుంబ సభ్యులు మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. 4 రోజుల క్రితం మండల కేంద్రంలో వరంగల్ వెళ్లే బస్సు ఎక్కి తిరిగి రాలేదు. శివుడిజోల వేసుకుని ఉంటుందని తెలిపారు. అచూకి తెలిస్తే 9014787730కు సమాచారం ఇవ్వాలన్నారు.